The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

102676

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn) SATURDAY 17-6-33

ఒకవారము తరువాత ప్రాతపత్రికకోరినచో వెలకు పరిమితి లేదు

సంపుటము ౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ జ్యేష్ఠ బ॥౧౦ శనివారము ౧౭-౬-౧౩౪౨ ఫ॥ { సంచిక ౧౩

కాంగ్రేసు కర్తవ్యమేమి?

గాంధిమహాత్ముని ఉపవాసము ముగిసినది మొదలు యావద్భారతదేశము కాంగ్రేసుయొక్క భవిష్యత్కర్తవ్య మెట్లుండునో తెలిసికొనుటకు తొందరపడుచున్నది. పండిత మాలవ్యాగారు గాంధీమహాత్మునితో కాంగ్రేసు శాసనోల్లంఘనమును నిల్పియుంచినందువలన నేర్పడిన రాజకీయ పరిస్థితులను చర్చింపవలచి యున్నారు. ఈ చర్చలలో హిందూమహాసభయొక్క నాయకులగు నాడ పార్టీ ఉభయపక్షముల సమ్మతముగు ఒడంబడిక కై యిరువురు యత్నింపజూచుచున్నారు.

అయితే గాంధిమహాత్ముని ఆరోగ్యము కుదిరిన పిమ్మట రాజకీయచర్చలలో వారు పాల్గొనుటకు దగినస్థితిలో లేనట్లు వైద్యులు అభిప్రాయపడుచున్నారు. శాసనోల్లంఘనమును నిల్పియుంచుటకు ఏర్పరచిన గడువు ముగియుటకు రెండురోజులకన్న ఎక్కువలేదు. ఇట్టి సందర్భములో గాంధిమహాత్ముని ఆరోగ్యము బాగై, వారు యీ చర్చలలో పాల్గొని, ఈ రెండుమూడు రోజులలోగా కాంగ్రేసు కర్తవ్యము నిర్ధారణచేయుదురని నమ్మకము చిక్కుటలేదు. ... కాంగ్రెసు శాసనోల్లంఘనము మరికొంతకాలము నిల్పియుంచబడునని ప్రకటనచేయుదురని తెలియవచ్చినది. ఈ అభిప్రాయమునకు కాంగ్రెసువారును ... పక్షములును అనుకూలముగ నున్నట్లు తెలియుచున్నది.

రివాల్వరు చూపి టపాదోచుట

భాలయ్యనుండి మానిక్యగంజ్ (ఢక్కా) కు పుటపా [illegible] జూను ౧౩ వ తేది ఉదయ ౧౧ గం [illegible] గురు బెంగాలీలు రివాల్వరు [illegible] భయపెట్టి లూటీచేసిరని తెలిసినది. ...చిరని తెల్పిన వారితో యిరువురు అరెస్టు చేయబడిరి.

౪ గురు కాంగ్రేసు ఖైదీల విడుదల

(అ. ప్రె. టపా) జ్యోహత్ జూను ౯.

కలకత్తాంగుజానివాసియగు శ్రీపుశ్శేనాథ శర్మ శాసనోల్లంఘ నోద్యమమున పనిచేసి ౨½ యేండ్ల శిక్ష విధింపబడెను. అతడు జొహ్రాత్ జైలులోఒక సంవత్సరము శిక్ష ననుభవించిన పిమ్మట విడుదల చేయబడెను. అంతట గుండెవాతముతో జొహ్రాత్ ధర్మ చికిత్సాలయములో చేర్చుకొనబడెను. అతని స్థితి యిప్పుడు చాల ప్రమాదముగ నున్నదని తెలియుచున్నది.

జొహ్రాత్ జైలులో తమకు విధించిన ౧౮ నెలలు శిక్షను పూర్తిగా అనుభవించిన పిమ్మట శ్రీ కేంద్రనాథ్, క్రిష్ణనాథ్, నిరంజన్ అను మరి ముగ్గురు శాసనోల్లంఘన నిర్బంధితులు కూడ వదలబడిరి.

చిటగాంగు యువకులకు సర్కారు గుర్తుబిళ్లలు

చిట్టగాంగు జూను ౭:—

చిట్టగాంగు జిల్లాలోనియువకులకు, ౧౨ సం॥ వయస్సు మొదలు ౨౫ సంవత్సరముల వరకును ప్రాయముగల వారిని పోలీసువారు గుర్తింపగల్గుటకై, ప్రతియువకునకును ఒక్కొక్కగుర్తు కార్డును యిచ్చుటకు యేర్పాటుచేసిరి. తనకార్డును తాను భద్రపరచి యుంచుకొనవలెను. అతనిని సులభముగా గుర్తుపట్టుటకు ప్రత్యేక చిహ్నములన్నియును ఆకార్డుమీద వ్రాయబడి యుండును. పోలీసువారికి దరఖాస్తు దాఖలుచేసి అట్టికార్డును ప్రతియువకుడును పొందవలెను అని ఉత్తరవు చేయబడెను.

ఈరీతిగా ఉత్తరువు చేయుటవల్ల చిక్కులు చాల కలుగుచున్నవని ఆక్షేపించుచు చిట్టగాంగు నివాసులు పెక్కుమంది కలెక్టరుకు విన్నవించుకొనిరి. ఆవిన్నపమునకు కలెక్టరు యీక్రింది రీతిగ బాబూనలినీకాంతదాసు గారికి ప్రత్యుత్తరము వ్రాసెను.

"యువకులు తమగుర్తు కార్డులను పొందుటకై దరఖాస్తు చేయుటకును, తమ ఆకారచిహ్నములను గురించి చూపుటకును డి. ఐ. బి. ఆఫీసు వద్దకు రావలయును. ఇందువల్ల చిక్కులు కలుగకుండ నిశ్చితమైన అభ్యంతరముమీద గౌరవముగల పెద్దమనిషిచేత ధ్రువపరచుచు ఆధారమును పంపినయెడల గుర్తింపుకార్డులు సులభముగా అందజేయబడును. ఈ సౌకర్యములను పౌరులు గమనించినయెడల దీనివల్ల యువకులకు చిక్కులుతేవని బోధపడగలదు. కనుక ఆవిషయములో నేమియు మార్పుచేయ నక్కరలేదు.

"౧౨ పండ్లపిల్లలు తమగుర్తుకార్డులను భద్రముగా దాచుకొన జాలరనియు, ఎచటనైనను జారవిడిచెదరనియు ఆటలాడునప్పుడు పారవేసికొనగలరనియు మీరు వాదించుచున్నారు. కాని, సామాన్యముగా, అపిల్లల తల్లిదండ్రులుగాని, యజమానులుగాని ఆకార్డులను భద్రపరచి యుంచవలసియుండును. ఇటీవల చిట్టగాంగులో జరిగిన రాజకీయహత్యా నేరములందు యువకులు బాలురు కూడ పాల్గొనియుండినందున అట్టి గుర్తుకార్డులు వారికికూడ నియమింపవలసి వచ్చినది.

"ఒక బాలుడెవడైనను తన గుర్తుకార్డును లేకుండ తిరుగుచుండిన యెడల ఆ ప్రదేశములో అతనిని యెరిగియున్న ఒకపెద్దమనిషి గుర్తించిన యెడలచాలును. లేనిచో అతడు పోలీసు స్టేషనుకు గొంపోబడును. కాబట్టి యీరీతిగా అట్టి సందర్భములలో అట్టి పిల్లలవిషయములలో జరుపబడుటకై ఆయా పోలీసు స్టేషనులకు ఉత్తరువు జారీచేయబడును.

హైదరాబాదు ఖాదీపరిశ్రమ

స్థానిక అ. భా. చ సం. యొక్క రెండవసంవత్సర నివేదిక

ప్రోత్సాహకరమగు ఖద్దరు వ్యాప్తి

హైదరాబాదులోని ఖాదీ వస్త్రాలయ మేనేజరు వి. ఎస్. [illegible] ప్రకటించుచున్నారు:—

[illegible] ఖాదీ వస్త్రాలయము [illegible] ప్రారంభించి యుండెను. [illegible] దేశములో [illegible] ప్రకటించుచున్నది. దీని ప్రయోజన [illegible] పెరుగుచున్నది.

ప్రజలు దీనికి చాల ప్రోత్సాహము కలిగించుచున్నారు. ఇక్కడి హైదరాబాదు సంస్థానములో ప్రజలకు ఖాదీయందున్న [illegible] [illegible] కలవు.

ప్రజలు [illegible] ఖద్దరునందు చాల [illegible] హైదరాబాదులో [illegible] ప్రోత్సాహకరముగ నున్నది [illegible] ప్రజలలో [illegible] చుండును.

[illegible] సంస్థానములో [illegible] చాల [illegible] ప్రోత్సాహము [illegible] ౯,౫౦ వేల సరకులో [illegible] చున్నది.

బట్టలధరలు తగ్గుటకు చాల కారణము లున్నవి. [illegible] ధరలు తగ్గుటకు వీలుకలిగెను. [illegible] ఖద్దరు [illegible] చాల [illegible] కలుగును.

[illegible] చరఖా సంఘము [illegible] సంస్థానములో [illegible] గ్రామములలో

పనులు సాగుచున్నవి. ౩౦౦ సాలీలు పనిచేయుచున్నారు. ఇతరులు కూడ గలరు. ఘోషా స్త్రీలుకూడ పనిచేయుచున్నారు. ఇది అంతా ఒక కరీము నగరులోనే నెరవేరుచున్నది. వీరందరు పనిచేయుట వలన సమారాష్ట్రి [illegible] ౧౦ లక్షల ఖాదీని సంస్థానములో తయారు చేయింప గలిగిరి. సంస్థానములో [illegible] అక్కడి చరఖా సంఘమువారు [illegible] కలుగుచున్నారు. [illegible] ఇప్పుడు ఖద్దరు [illegible] తయారగు చున్నది. [illegible]

ఇక్కడి ఖద్దరు తయారగు చున్నది. ఇక్కడి [illegible] ప్రజలున్నారు. [illegible] ఖద్దరు [illegible] అందరు దీని [illegible] ప్రజలలో [illegible] ప్రజలు [illegible] ప్రజలను పరస్పర [illegible]

ఇక్కడి [illegible] ముఖ్యముగ తెలుపవలయును. [illegible] సంస్థానమువారు ఖద్దరుకు చాల ప్రోత్సాహము కలిగించుచున్నారు. [illegible] సంస్థానములో [illegible] అక్కడి [illegible] చాలవరకు [illegible] హైదరాబాదు సంస్థానములో [illegible] ఖద్దరు [illegible] ప్రోత్సాహము [illegible]

[illegible] సమయములో [illegible] ప్రదర్శనము జరిపిరి. నవరాత్రుల

యుత్సవములలో స్త్రీలు ఖద్దరు విక్రయించుటకు యత్నించిరి. ప్రముఖుల పేరులతో ప్రజలకు ప్రోత్సాహకరముగు కరపత్రములను పంచిపెట్టిరి. ఇట్టి ప్రచారము జరుపుటచే స్వదేశీకి ప్రోత్సాహము కలిగెను. దీనివలన ఖద్దరు [illegible] పెరిగెను.

ధరలు తగ్గినట్లు ప్రజలకు తెలియు నిమిత్తము నిజాము విజయ, గోలకొండ పత్రికలలో ప్రకటించియుంటిమి. ఆచార్య ప్రఫుల్ల చంద్రరాయ్, జె. కే. దేవధరు సి. వి. ఇ, శ్రీమతి సరోజినీదేవిగారలు వస్త్రాలయమును, దర్శించియుండిరి. కరీమనగరము, నాందేడు ఖద్దరు [illegible] కును చూచి మెచ్చుకొనిరి.

[illegible] నింతవరకు [illegible] వారు మందరివారికి ప్రోత్సాహము కలిగించుచుగాక. ఖద్దరు హైదరాబాదు సంస్థానములో చాల విరివిగ తయారై ప్రజలు [illegible] ఇక్కడి ప్రజలు [illegible] ఖద్దరు [illegible] గాక. గ్రామములలోని ప్రజ [illegible] అన్నవస్త్రములు లభించి దీనతనము పోయి సుఖింతురు గాక!

లిబరలు నాయకుల మహాజర్జు

[illegible]

డాక్టరు సర్. [illegible] చింతామణి. సర్ శివస్వామి అయ్యరు [illegible] ముఖ్యులగు [illegible] ప్రముఖులు కాంగ్రెసువారి భారత రాజ్యాంగ ప్రణాళికను [illegible] ప్రధాన [illegible] కాంగ్రెసు [illegible] మహాజర్జు [illegible] పంపు [illegible] కాంగ్రెసు [illegible] ప్రధాన [illegible] ప్రవేశించి ఒక మహాజర్జు [illegible] రెండు ప్రభుత్వములకు పంపబడెను. [illegible] తెలియును.

౧౧ వ అఖిలభారత వీరశైవ మహాసభ

మే నాటి కార్యక్రమము

ఉదయమును అధ్యక్షుల ఊరేగింపు జరిగెను. మధ్యాహ్నము వీరశైవసభ కూడెను. స్వాగతానంతరము స్వాగత సంఘాధ్యక్షులు సమాజాభివృద్ధికై సర్వతోముఖముగ పాటు పడ వలసిన అవసరమును వివరించిరి. పి.జి. హళకట్టేగారు మహాసభాధ్యక్షులుగ ఎన్నుకొనబడిన పిమ్మట పలుచోట్లనుండి వచ్చిన సందేశములు చదువ బడెను. అధ్యక్షుడు శిక్షణము, ఉద్యోగము, వ్యవసాయము మొదలగు విషయములనుగూర్చి భాషించినపిమ్మట విషయ నియామక సంఘసభ్యుల యెన్నికలతో సభముగిసెను.

సాయంత్రము పైసభజరిగిన దర్బారు హాలులో నే ౨_వ అఖిలభారత వీరశైవ మహిళా పరిషత్తుకూడెను. ప్రార్థనపిమ్మట స్వా॥ సం॥ అధ్యక్షురాలు శ్రీమతిగిరిజా దేవిగారు భాషించిరి. సౌ॥ పంచవ్వా సర్దారు పరిషత్తుఅధ్యక్షురాలిగా ఎన్నుకొనబడి ఉపన్యసించిన తర్వాత విషయ నియామకసభతో ముగిసెను.

మహిళా పరిషత్తు జరుగునప్పుడే, లింగాయతనగరోత్సవపు పూదోటలో ఆనావరణసమారంభమహోత్సవము జరిగెను. ఇందు వీరశైవవిద్యాభివృద్ధికి తనయావదాస్తిని (లక్ష రు. రాబడి గలది) త్యజించిన కీ॥ శే॥ లింగప్పజాయప్ప సర్దేశాయిగారి శిలామూర్తి బహిర్గత మొనర్పబడెను. అనేకులు దర్శించుటకై వచ్చియుండిరి.

సాయంత్రము ౬-౪ గం॥లకు నగరభవనమందు అఖిల భారతవీరశైవ శిక్షణ పరిషత్తు డా. యం. సిద్ధలింగయ్యగారి అధ్యక్షత్వక్రింద జరిగెను. అందు అనేక ముఖ్యములైన తీర్మానములు చేయబడెను. ౭ గంటలకు చామరాజ మందిరమందు చిత్రకళా ప్రదర్శనము జరిగెను; ఇందు శ్రీమతులు మలవ్వ సేటి పుత్రవ్వ హుండి మొదలగు స్త్రీల కసనాపనులు, మనోహర చిత్రములు ప్రదర్శింప బడెను.

మే ౧౫ నాటి కార్యక్రమము

ప్రాతఃకాలమున ౭ గం॥లకు కూడిన తరుణపరిషత్తులో స్వాగతభాషణానంతరము అధ్యక్షుని ఎన్నిక జరిగెను. విషయనియామకసభ తీర్మానించిన మరల మధ్యాహ్నము సభగూడెను. అప్పుడు గావింపబడిన తీర్మానములలో స్త్రీపునర్వివాహము, ప్రౌఢవివాహముఅస్పృశ్యతానివారణ, బాల్యవివాహ నిషేధము, శుద్ధిసంఘటనము, చికాగో సర్వధర్మ పరిషత్తునకు ప్రతినిధి నంపుట, గాంధిమహాత్ముని ఆయురారోగ్యాభివృద్ధి గోరుట, మొదలగునట్టి విషయముల కనుకూలములైన తీర్మానములు ఆమోదింప బడెను.

ఉదయము ౧౧ గం॥లకు కూడిన మహిళాపరిషత్తుగూడ చాల ముఖ్యమైనది. అందు స్త్రీలు పురాణము, కీర్తన, ఉపన్యాసము చేయుటకు అర్హులనియు, స్త్రీలవిద్యకై పాఠశాలలు, కాలేజీలు ఏర్పడవలెనని వివిధరీతుల మొనర్చుట, స్త్రీలకు పురుషులతో సమానహక్కుల నిచ్చుట మొదలగు తీర్మానములు చేయబడెను. అంతేగాక ప్రతి సంవత్సరము మహిళాపరిషత్తు వివిధ ప్రాంతములలో కూడునట్లు వ్యవస్థచేయుటకై ఒక స్థాయి కమిటీ ఏర్పరుప బడెను.

మధ్యాహ్నము ౩ గంటలకు అన్నపూర్ణా థేటరునందు మహాసభకూడెను. అందు మహాత్ముని దీర్ఘాయురారోగ్యముల కై అందరునిలిచి ప్రార్థించిరి. అంతట అంతట శ్రీ॥ సురమఠ శాంతవీరస్వాములవారు అస్పృశ్యతను వీరశైవ మతమందు స్థానములేనేలేదనియు అస్పృశ్యతా నివారణకై సర్వులు ప్రయత్నించవలెననియు సూచించిరి. మగ్గురు తప్ప అందరును తీర్మానము నామోదించిరి వీరశైవ మతస్థులకు సర్కారువారు ప్రత్యేక స్థానములు చేయవలసినదనియు, మఠములు సమాజాధికారమునకు లొంగియుండ వలెననియు, వీరశైవులు శాఖలు ఏకీకరింప బడవలెననియు, సరళీ ప్రకరణమున నిష్పక్షమైన తీర్మానము నిచ్చినందుకు మ. ఘ. వ నిజాం ప్రభువుగారి నభినందించుటను, వీరశైవులు స్వదేశీ దీక్షబూని ఖాదీధరింప వలెననియుకూడ తీర్మానింపబడెను. మహాసభ సమాప్తము చేయబడెను.

మహాసభ రాత్రి ౮ గంటలవరకు జరిగెను. అనేక ప్రముఖులు అస్పృశ్యత మొదలగు గొప్పవిషయములగూర్చి ఉపన్యసించిరి. హైద్రాబాద శ్రీనివాసరావు మసనూర్కరుగారు ఈ సభలో వీరశైవ ప్రత్యేక స్థానముల అవసరముగూర్చి భాషించిరి.

జపానుపోటీ నెదుర్కొను మార్గము

క్రొత్త పద్ధతుల నవలంబింపవలెను

జి. డి. బిర్లాగారి యభిప్రాయము

జి. డి. బిర్లాగారు అసోసియేటెడు ప్రతినిధితో యిట్లు చెప్పిరి:—

జపాను సరకులు యీవరకే విరివిగా యీ దేశమునకు దిగుమతి చేయబడినవి. ఇప్పటికింకను ఆసరకుతో బజారులునిండియున్నవి. జపానువారు తమ ఫ్యాక్టరీలలో కూలీలకు చాల తక్కువరేటు కూలి యిచ్చుచున్నారు. వారిమారకపురేటుకూడ చాల హీనముగ నున్నది. అందువల్ల చౌకగా తమ సరకును అమ్మగల్గుచున్నారు. ఇప్పుడు జపాను సరకుమీద దిగుమతి పన్నును హెచ్చించుటవల్ల సర్ జోసఫ్ భోరుగారు ప్రశంసనీయులు. కాని, జపానువారు అంత చౌకగా సరకును ఎట్లు తయారు చేయగల్గుచున్నారో, తెలిసికొనుటకై భారతీయులు ఆదేశములకువెళ్లి అచటి నేతమిల్లుల నిర్వహణ రహస్యములను తెలిసికొని రావలయును. అరీతిగా మనదేశమందలి నేతమిల్లులను పనిచేయించవలెను. లేనియెడల యీదిగుమతి సుంకమాత్రమున భారతదేశపు నేతపరిశ్రమ విదేశపు పోటీలేకుండ రక్షింపబడజాలదు. లాంకషైరు వస్త్రముల పోటీనుండియైనను మన దేశవస్త్రము పరిశ్రమను రక్షింపవలెను. కాబట్టి బొంబాయి మిల్లుల యజమానులు వీరితరఫున కొందరిని జపాను మున్నగు దేశములకు పంపి అచటి మిల్లులు ఏరీతిగా పనిచేయుచున్నవో తెలిసికొని వచ్చుటకై ఏర్పాట్లు చేయవలెను. లేనియెడల మన సదేశపు నేతపరిశ్రమను వృద్ధిచేయజాలము. కేవలం రక్షణ సుంకమువల్ల మన మిల్లులు సంరక్షింపబడజాలవు.

జపాను వస్త్రములపై మన గవర్నమెంటు హెచ్చుసుంకమును విధించినందున, జపానువారు మీ దేశపు ప్రత్తిని బహిష్కరించెదమని బెదరించుచున్నారు. కాని వారు చిరకాలము ఆమాట మీద నిలవజాలరు. మనలను బెదరించుటకే ఆ మాటలు పల్కుచున్నారు. కాని, యీప్రతిజ్ఞనువారు కొనసాగించుకొనజాలరు.

యుద్ధపు పెన్షనులను గూర్చి చర్చ

అసెంబ్లీ సభ్యులు కొందరొకచిన్న సంఘముగ కూడి జూను ౧౮ వ తేది ఇండియా ప్రభుత్వపుసైనిక శాఖా కార్యదర్శిగారితో యుద్ధపు పెన్షనులనుగూర్చి తాము గావించిన సిఫారసుల చిత్తుగూర్చి చర్చజేసిరి, నివేదిక ఏకగ్రీవముగ నున్నదని తెలియుచున్నది.

అశక్తత ఏర్పడినపుడు పొందగల పెన్షనును పక్షపు పెన్షన్లు, కుటుంబమునకీయబడు పెన్షను— వీటిని గూర్చిన ప్రశ్నలు నివేదికయందు విమర్శింపబడినవి. పెన్షను కావలెనని అర్జీపెట్టుటకు అవధి పాడిగింపబడినట్లు తెలియుచున్నది. యుద్ధములో ఏర్పడిన అశక్తతలన్నియు యుద్ధమువలన కల్గినవే పరిగణింపబడునని ఉపసంఘము శిఫారసు చేసినట్లున్నది. కమాండింగు ఆఫీసరును, మెడికల బోర్డును గావించిన తీర్పులపై పైయధికారులకు అప్పీలు చేసికొను హక్కును అవకాశ మీయబడవచ్చును.

భారత స్త్రీ స్వాతంత్ర్య ప్రయోజనము

ఈస్టిండియా అసోసియేషనులో ప్రసంగము

లండన్, జూన్ ౧౩:—

ఈస్టిండియా సంఘము యెదుట నుపన్యసించుచు, స్త్రీస్వాతంత్ర్యాభివృద్ధికి కవసరమగు సాధనముల నివ్వవలసినదని భారత స్త్రీలు బ్రిటిష్ పార్లమెంటువారిని కోరుచున్నారని బేగమ్ షా నవాజుగారు చెప్పిరి. స్త్రీవోటర్ల సంఖ్య యిప్పటికంటె చాల హెచ్చుగానుండుట యవసరమని ఆమె చెప్పుచు క్వెట్టా[illegible] సూచనలకలన స్త్రీలకు మంచి అవకాశము కలిగినదని చెప్పెను. రాష్ట్రీయ శాసనసభలకు లోథియన్ కమిటీ వారు సూచించిన సంఖ్యలకంటె తక్కువ తేమును అంగీకారము కొరనియు, ఫెడరల్ శాసనసభకు స్త్రీవోటర్ల సంఖ్యను గూడ బ్రిటిషు ప్రభుత్వమువారు విచారింపవలెననియు షా నవాజ్ పలికారు చెప్పిరి.

శ్రీమతి రామారావు సతి

శ్రీమతి రామారావుసతిగారు మాటలాడుచు సాంఘిక ప్రాతినిధ్యము విషయములో స్త్రీలు పురుషుల కొరకు ప్రాయముగానుండి ప్రత్యేకతను ప్రకటింపగలరని చెప్పిరి. స్త్రీలు రాజకీయరంగమును ప్రవేశించినప్పటి నుండియు సాంఘిక ప్రాతినిధ్యమును ఏకగ్రీవముగా ప్రతిఘటించుచుండిరనియు, హిందువులకు మహమ్మదీయులకు సిక్కులకు విభేదము లేకుండ స్థానములను ప్రత్యేకించుటకుగూడ వారు ప్రతికూలురుగా నుండిరనియు ఆమె చెప్పెను.

బ్రిటిషు కామన్‌వెల్తు లీగువారి తీర్మానము

బ్రిటిషు కామన్‌వెల్తు లీగువారి యెదుట నుపన్యసించుచు రాజకుమారి అమృతకౌరుగారు తెల్పిన యభిప్రాయములను ప్రకటించిరి.

స్త్రీలకు తగినంత ప్రాతినిధ్యము లేనిచో సాంఘిక విద్యా సంస్కరణ విషయములలో వారు తగినంత శ్రద్ధ వహింపలేరని బ్రిటిషు కామన్‌వెల్తు లీగు యెదుట శ్రీమతి రాజకుమారి అమృతకౌరుగారు చెప్పిరి. భారతదేశము అత్యంతము బాధించుచున్న నిరక్షరత్వమునకు ప్రధానకారణము భారత స్త్రీలు [illegible] యుండుటయే [illegible] యని ఆమె చెప్పెను.

సభాధ్యక్షులు [illegible] సభ్యులయొక్క ప్రశ్నలకు [illegible] తీర్మానించిరి.

(రాయిటరు.)

చక్కెర విషయమైన సమావేశము

సిమ్లా, జూను ౧౩:—

ప్రభుత్వమిట్లు ప్రకటించుచున్నది:—చక్కెరపంటగల రాష్ట్రముల సంస్థానముల, వ్యవసాయ శాఖామాత్యులను వారి సలహాదారులను జూలై ౧౦ వ తేదిని సిమ్లాలో చక్కెర సమావేశమునకు ఇండియా ప్రభుత్వమువారాహ్వానింప నిశ్చయించినారు. ఇటీవల అతివేగముగా వ్యాప్తి గాంచుచున్న చక్కెర పరిశ్రమాభివృద్ధింగూర్చి వీరు సమగ్రముగా నాలోచించెదరు, ముఖ్యముగా చెఱకుపంట, చక్కెర ఉత్పత్తిలో సంబంధముగల అనధికార ప్రముఖులను కొందఱిని రాష్ట్ర ప్రభుత్వములద్వారా సభకు పిలిచెదరు. ఈక్రింది ప్రశ్నలను సమావేశమువారు ముఖ్యముగా నాలోచింపవలసి యుండును.

(౧) చక్కెర పరిశ్రమ యిప్పు డభివృద్ధియగుచున్న దాటి సంతృప్తికరమా, అధికమా, అల్పమా?

(౨) పరిశ్రమకిచ్చియున్న సంరక్షణ రైతులు, పారిశ్రామికులు, కొనువారు [illegible] క్రమముగా విభక్త మగుచున్నదా?

(౩) చెఱకు పండించువారికి, చక్కెర యంత్రాలయములవారికిగల సంబంధములకు ప్రభుత్వముకట్టుదిట్టముచేయుట సాధ్యమా, అపేక్షితమా? చెఱకుగడ వెలను ఖరారుచేయుట చెఱకు మండలముల విభాగము యంత్రాలయములకు లైసెన్సు మున్నగు పద్ధతుల నాలోచించునది.

(౪) చక్కెర పరిశ్రమాభివృద్ధి కొరకైన శాసనము గావింపవలయునా?

ఈ చక్కెర సమావేశము పరిశ్రమల సమావేశమునకు సంబంధించినది గాదు అది కేవలము అధికార సమావేశము. జూలై ౧౧ వ తేదిని ఆరంభమగును. అన్ని రాష్ట్రముల పరిశ్రమ శాఖామాత్యులు కలిసి పరిశ్రమలకు సంబంధించిన సమస్యల నాలోచించుచున్నారు. వారు చక్కెర పరిశ్రమనుగూర్చి ప్రత్యేకముగా నాలోచించరు.

వింతలు, విశేషములు

హిమాలయ శిఖరమందు సరస్సు

ఈమధ్య హిమాలయ పర్వత శిఖరములలో అత్యున్నతమైన మౌంటు యెవరెస్టు శిఖరము కనుగొనుటకు కొందరు బ్రిటిషు వైమానికులు ఉద్యమించియుండినది అనేకులకు తెలిసి యుండవచ్చును. ఆ ఉద్యమములో వారు అశిఖరమునకు దగ్గఱ వేలకొలది మైళ్ళ యెత్తులో ఇదివరకెన్నడును కనుగొనబడని ఒక సరస్సును కనుగొనినట్లు "సండేయక్స్‌ప్రెస్సు" పత్రిక ప్రకటించుచున్నది. టిబెట్టు దేశీయులు అప్పుడప్పుడు పేర్కొనుచున్న గత మహాసముద్రమని తలచు సముద్ర మిదియే కావచ్చునని ఊహింపబడుచున్నది. విమానములమీదినుండి చూచినప్పుడు దానిపొడుగు ౨౦౦ అడుగులకును ౩౦౦ అడుగులకును మధ్య నుండెనట. అది నిజముగా నీరో లేక మంచుగడ్డో యిప్పటికిని చెప్పగలిగినవారు లేరు. ఆ సరస్సుయొక్క ఛాయాపటములు లండనులో నున్నవి.

దిగంబరుల కోట

ఇప్పుడు అనేక దేశములలో నవీన నాగరికతలవారు కొందరు దిగంబరులుగ నుండుటచే దీర్ఘాయురారోగ్యముల ననుభవింపవలసి వచ్చునని తలచుచు దిగంబరు లగుచున్నారు. ఫ్రాన్సు దేశములో [illegible] గ్రామమునొద్ద పాడుపడిన యొక కోటలో అట్టి దిగంబరులున్నారు. వారిలో ఫ్రెంచి పార్లమెంటు మెంబర్లు, గొప్ప సర్కారు ఉద్యోగులు, సంఘమందు పలుకుబడిగల గొప్ప నాయకులు, పేరుపొందిన ఒక సినిమా నటియు గలరు. ఈదిగంబరులకు క్షౌరము మొదలగు సంస్కారములు కలవోలేవో తెలియదు. అయితే కోట చుట్టుపట్ల నుండు గ్రామస్థులు దిగంబరులు వీథులలో తిరుగుట క్షేమముకాదని గోలచేయుచున్నారు. కోట యజమానులుగూడ దిగంబరులను కోటనుండి తొలగింప జూచుచున్నారు. ఇందువలన అదిగంబరుల భయముగొల్పు బూచు అంకురించుచున్నట్లున్నది.

ఆశీర్వాదము రోగము మాన్పునా?

లండన్, జూన్ ౩:—

కొలంబసుహాలులో మత గురువుల సమావేశము జరిగినది. రోగుల జాడ్యములను మత గురువులు తమ ఆశీర్వాద ప్రభావము వలన నివారణ చేయవచ్చునని [illegible] సంఘమువారు సభలో [illegible]. కొందరు మతగురువులు యీ అభిప్రాయము [illegible]. అట్టి అద్భుతము పూర్వకాలపు [illegible] చేయగలిగిరనియు, [illegible] ప్రభావమును [illegible] శక్తి [illegible] అభిప్రాయపడెను.

ఇట్టి అద్భుతము మాధ్య విశ్వాసమునకు [illegible] యిచ్చిందుకు విషయము ప్రకటించెను.

[illegible] మంచిగా చూచిన విద్యార్థి [illegible]. వైద్యులు [illegible]. [illegible] రోగకారణము ప్రకటించిన [illegible] ఆరోగ్యవంతులై [illegible].

[illegible] గురువులచేత చికిత్స చేయుట [illegible]. [illegible] ౧౦౦ మంది [illegible]. [illegible] ౭౫ సంవత్సరముల [illegible]. [illegible] ఆశీర్వాద చికిత్స పొందెను. ఆచికిత్సకలన జాడ్యము పూర్తిగా నివారించెను. [illegible] చెప్పెను. [illegible] ఆరోగ్యముగా [illegible] దగి. [illegible] కూర్చుండి [illegible].

---

౫౦ వండ్లు నిద్రలేనివాడు

ఆస్ట్రేలియానుండి ఒక ధనికుడు ౭౫ఏండ్లవాడు నిద్ర సంపాదించుకొనుటకై ప్రపంచ సంచారము చేయుచున్నట్లు "సండే యక్స్ప్రెస్" పత్రిక ప్రకటించుచున్నది. అతనిపేరు బహిరంగముచేయుట అతనికి యిష్టములేదు. అతనికి ౫౦ ఏండ్లకాలము నిద్ర లేకలేదట. ఇంక మీదటనైనను లభించు ననునమ్మక మాతనికిలేదట. అతడింతవరకు ఏవో రెండు చే తాంత గ్రంధములుదప్ప మరియేవియు చదువలేదట. ఒకవా టకమునకుగాని ఒకసినిమాకుగాని పోయి ఎరుగడట. తాను మొదట ప్యారిసునుపరీక్షకు పోవునపుడు నిద్రలేకుండ చదివియుండెనట. నిద్రలేకుండ పోవుటకు అదే మొదలట.

కాలువిరిగిన బాధతోనే పరీక్షకు చదువుట

మిడిల్ సెక్సులో ట్వికెన్ హ్యాములో నుండు రాబర్టు మ్యాకేఅను బాలుడు ఫుట్ బాలు ఆడుచుండ కాలువిరిగెను. అందుచే అతడు అస్పత్రికి కొనిపోబడెను. డాక్టరు కొన్నిరోజులు అతడు అస్పత్రిలో ఉండవలయునని చెప్పెను. కాని అతడు ఒక స్కాలర్షిప్పు పరీక్షకు చదువవలెనని పట్టుపట్టెను. డాక్టరెంత చెప్పినను వినలేదు. తుదకు అతనిపట్టే నెగ్గెను. పరీక్షవచ్చి అస్పత్రిలో చేరెను.

* * * *

కాశ్మీరులో శాంతి

కాశ్మీర ప్రభుత్వమువారి కఠినచర్య వలన అసంస్థానములో శాంతి ఏర్పడినది. విచారణకొఱకున్న ఖైదీలనేకులు క్షమాపణ కోరుచున్నారు. ముసల్మాను కాన్ఫరెన్సు అధ్యక్షుడును మరి ౧౫ మంది నాయకులును శాంతిని రక్షించెదమని పూచీ నిచ్చుటచే సర్కారువారు ఆకేసులో నున్నవారిని వదలిరి.

సంస్థాన ప్రజా సమావేశము

కేల్కారుగారు అధ్యక్షపీఠ మంగీకరించుట

భారతసంస్థాన ప్రజాసమావేశము కార్యవర్గమువారు సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీ భవనమున జూను ౧౨ వ తేదీ సమావేశమై చతుర్థవార్షిక మహాసభను బొంబాయిలో జూలై మాసమున జరుప నిశ్చయించిరి. యన్. సి. కేల్కారుగారు అధ్యక్షపీఠ మంగీకరించిరి. నా కోట్ల సంస్థాన ప్రజల కష్టనష్టముల చాటుటకైన యీ సమావేశమునకు సంస్థాన ప్రజలు తమకోరికలను తెల్పుటకు విశేషముగా తోడ్పడవలెనని కమిటీవారు విజ్ఞాపించుచున్నారు.

దక్షిణదేశంలో క్రొత్త రైలు మార్గము

దక్షిణ ఇండియా రైల్వే కంపెనీవారి ఆదాయము వృద్ధిచూపినందున, వ్యాపార మాంద్యమువలన మానుకొనిన ఇ నూతన రైలు వేయుటంగూర్చి మరల సుముఖత్వము కలిగినది. మొట్టమొదట కొల్లంగోడు రైల్వే ప్రారంభించెదరు. ఇది కొచ్చిను పాల్ఘాటు ల ప్రాంతముల సంబంధముగా నున్నది. అలెప్పీ లైనుమార్గము. ఎర్నాకులం నుండి కొచ్చిను దర్బారువారు ఆలోచించినచో దక్షిణ ఇండియా రైల్వే కంపెనీవారు దీనికి ప్రారంభించెదరు.

షోరనూరు ఎర్నాకులం మీటరుగేజి లైను బ్రాడుగేజిగా మార్చబడుచున్నది. ౧౯౩౫ డిసెంబరునకు మార్పు పూర్తి యగును. అన్నమలై తోటలను పశ్చిమ తీరముతో కలుపుటకు కాల్గాటు సంబంధమైన లైను గూడ ఆలోచనలో నున్నది.



మలబద్ధము తొలగిపోవును,
కడుపుకు శాంతి నొసంగుటకును
దివ్యౌషధము

మలబద్ధము మీ ఆరోగ్యమును చెరుపును. తలనొప్పి, బలహీనత, జబ్బు అజీర్ణము మున్నగునవి కలిగించును. దీని పోగొట్టుకొనుటకు కాస్టొఫిన్ అను విరేచనకారి యగు చాక్లెట్ నుపయోగించుడు. ఇది అన్ని బాధలను తొలగించును. అన్నకోశము, కాలేయము బాగుపడును. విషపదార్థములను దేహమునుండి తొలగించును.

కాస్టొఫిన్ మెత్తనిదగును, సురక్షితముగను, పనిచేయును. అభ్యాసము లేకుండ చేయునట్టిది. ఇది తినుటకు ఆహ్లాదకరముగను, చాక్లెటువలె రుచికరముగను, నుండును అన్ని ఔషధ విక్రయశాలలలో దొరుకును. ౬ చాక్లెట్లుగల పాకెటు వెల ౨ అణాలు ౨౪ గల సీసా వెల ౧ రూపాయి.

కాస్టొఫిన్ మానుఫాక్చరింగ్ కంపెనీ (ఇండియా)
పోస్టుబాక్సు నం. ౮౮ కరాచీ
కెమిస్టులందరి వద్దదొరకును.

Castophene ManufacturingCo INDIA)
P. O. B No. 88 KARACHI

మహాత్ముని ఆరోగ్యస్థితి

జూను ౧౮ వ తేదీనాడు ఉదయము ౧౧గం౹౹లకు ౧౫ ని౹౹లకు మహాత్మా గాంధి మహాత్ముని తలకు ఎండదెబ్బ తగులకుండ తడిగుడ్డ నట్టికట్టు కాని అతనుస్నానము చేయుచుండెను. శ్రీమతి కస్తూరిబాయి అప్పుడు గాంధిగారి ప్రక్కన నిలుచుండి కొడుకునకు కొంచెము జలము చూపుచుండె. మహాత్ముడు అంతట పరీక్షించెను. తర్వాత సబర్మతి ఆశ్రమమునకు చేరిన ఒక బాలికతో మహాత్ముడు భాషించుచు కాలము గడిపెను. ౧౧ గం౹౹లకు కొంచెము ముందు వారు గదిలోనికి కొనిపోబడిరి. ఈరోజు వైద్యసంఘము పరీక్షచేయలేదు. జీవరాజుగారు మాత్రము పరీక్షించి మహాత్ముని ఆరోగ్యస్థితి మందముగాను న్నందున మరికొంతకాలము విశ్రాంతి అవసరమని చెప్పిరి.

జూను ౧౫ వ తేది ఉదయము గాంధిగారి బరువు ఒక పౌండు తక్కువయ్యెను. ఇది పాలఆహారము వారికిగిట్టకుండుటచే నుండవచ్చునని తలచబడుచున్నది. ఈఉదయము సత్యాగ్రహము మానుకొనిన గాంధిగారిని జూచి వారి ఆరోగ్యము ఇంకను సరిగా చక్కబడలేదనియు, వారి స్వరము స్పష్టముగా నుండినను వారిమాటలవలన వారి కాయాసము గలుగుచుండెననియు చెప్పిరి. జూను ౧౬ శనివారము వైద్యసంఘము మహాత్ముని పరీక్షింపవచ్చును. వారైనను మరికొంతకాలము మహాత్మునికి విశ్రాంతి అవసరమని చెప్పవలసియున్నది.

కాంగ్రెసు కర్తవ్యము

అందువలన శాసనోల్లంఘనము మరికొంతకాలము ఆపియుంచబడునని తలచవచ్చును. మహాత్ముని సారధ్యము లేనిచో కాంగ్రెసు రథము నడుచుట కష్టముగదా! గాంధిగారు కాంగ్రెసు కర్తవ్యవిషయమున ఒక స్టేట్మెంటు వ్రాసి అనిగారికిచ్చినట్లు వ్యాపించినవార్త అసత్యమని పరోజినిదేవియో గాక ఈరోజు సాయంత్రము మహాత్ముని జూచిన అనిగారు కూడ నుడివిరి. ౧౯ వ తేది ప్రస్తుత రాజకీయస్థితిని చర్చించుటకును భావికర్తవ్యము నాలోచించుటకును ఇప్పుడు జైళ్ల వెలుపలనున్న కాంగ్రెసువాదులు పూనాలో కూడెదరని తెలుపబడుచున్నది.

దేవదాసుకు లక్ష్మికి పెండ్లి

మహాత్ముని కుమారుడగు దేవదాసు గాంధిగారికిని సి. రాజగోపాలాచారి కూతురగు లక్ష్మికిని జూను ౧౬ వ తేది శుక్రవారము నాడుదయము పర్ణకుటీరమున వివాహము జరిగినట్లు మిత్రులందరు చెప్పుకొను చుండిరి. వివాహము వైదికోక్తముగా లక్ష్మణశాస్త్రి జోషిగారి పౌరోహిత్యమున జరుపబడెను. ఆసమయమున కొందరు గొప్పవారు మాత్రము వధూవరుల సాక్షిత్వముకై ఆహ్వానింపబడిరి.

మొదట జరుగవలసిన కార్యక్రమమున యంతయు జరిగిన పిమ్మట సరిగా ఆ నిర్ణయింపబడిన శుభలగ్నమునకు ఉ. ౭ గం. ౨౦ ని. లకు మంగళసూత్రధారణ జరిగెను. తర్వాత హోమము మొదలగు తక్కిన కర్మకాండ జరిగెను. నా కోట్లుటకు ఒక పావుగంట ముందు వధూవరులు గాంధిమహాత్మునికి నమస్కరించిరి. గాంధిమహాత్ముడు నూక్ష్మముగానే వధూవరులకు గుజరాతిలోను కొంతటికి హిందీలోను వివాహముయొక్క అంతరార్థమును వివరించి బోధించెను. తర్వాత వధూవరులు సభవారి ఆశీర్వచనముల బడసిరి.

సభవారిలో సైటు అవరచీల్ వి. యస్. శ్రీనివాసశాస్త్రి, యమ్. సి. కేల్కారు, ఆర్. భక్తారు, సరోజినిదేవి, సేఠ్ జమ్నాలాలు బజాజు, జి. డి. బిర్లా, శంకరరావు దేవు, సమ్యాద్ మహమూదు, పండిత కుంజ్రు, కలీంహర్లులను డాక్టరు సయ్యదు, పత్రికాధిపతులు శ్రీ న్యాయి, డాక్టరు దివ్యా మొదలగువారుండిరి.

పలుచోట్లనుండి సంతోష సందేశములు వచ్చెను. నాటిలో వల్లభాయి పటేలుగారు యెరవాడ జైలునుండి వ్రాసినది ముఖ్యమైనది. నేను వివాహమును చూచుటకు రాలేకున్నను వధూవరులకు సర్వసౌఖ్యము కలుగవలెనని ప్రార్థించుచున్నానని వ్రాసెను.

వివాహానంతరము వధూవరులును ఉభయపక్షముల బంధువులును కలిసి పర్ణకుటీర ముందుట కూర్చుండి యుండగా ఫోటో తీయబడెను.

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సం॥ జ్యేష్ఠ బ॥ ౧౦

శనివారము

నిజాంరాష్ట్రమందు ఖద్దరు

ఈ సంచికయందే మఱియొకచోట పొందుపరుపబడిన హైదరాబాదు ఖాదీవస్త్రాలయము యొక్క రెండవసంవత్సరపునివేదిక మ. ఘ. వ. నిజాంరాష్ట్రమందు ఖద్దరు వృద్ధిచేయుటకు గల ఆశను, అవకాశమును సూచించుచున్నది. ఈ ఖాదీవస్త్రాలయము ‹అఖిల భారత తంతుకారక సంఘము› (ఆల్ ఇండియాస్పిన్నర్స్ అసోసియేషన్) యొక్క శాఖగా ౧౯౩౧ జూను ౧౮ వ తేది స్థాపింపబడెను. ౧౯౩౧ జూను ౧౮ వ తేది మొదలుకొని ౧౯౩౨ జూను ౧౮ వ తేదితో అంతమగు సంవత్సరములో ఈ సంస్థ చిల్లరగానేమి, ఏజంట్లకేమి అమ్మగల్గిన ఖద్దరు మొత్తము విలువ రు ౩౮౦౪౩—౫—౧౧లు. ౧౯౩౨ జూను ౧౮ వ తేది మొదలుకొని ౧౯౩౩ జూను ౧౮ వ తేదితో అంతమగు సంవత్సరములో ఈ సంస్థ రు ౧౫౧౬౭—౭—౭లు విలువగల ఖద్దరును అమ్మగల్గెను. అనగా మొదటి సంవత్సరములో కన్న రెండవ సంవత్సరములలో సదరు సంస్థ అమ్మగల్గిన ఖద్దరు రెండింతలకుపైబడియే యున్నది. మొదటి సంవత్సరములో వస్త్రాలయము రు ౬౯౦౦ ల సరకును కొని యుండెను. రెండవ సంవత్సరములో రు. ౫౦౦౦౦ ల సరకు కొనియుండెను. ఈ విధముగ ఈ రాష్ట్రమందు ఖద్దరును ప్రేమించువారియందు వృద్ధికనబడుచున్నది.

దీనికి అనేక కారణములుగలవు. భారతదేశమంతటను ప్రొత్తగా వ్యాపించియున్న స్వదేశీయ వస్త్రాభిమానము కొంతవరకు ఒకకారణము. అయితే ఇది ఈరాష్ట్రమందు అంత్యప్రధానమైనదని తలచనిలేము. ఇక్కడ ఖద్దరువ్యాప్తిని పెంచగల్గిన ముఖ్యకారణము సామాన్యముగ గ్రామములు మొదలుకొని నాజూకుకోరు పెద్దనగరముల వరకు ఎన్నిపనులుగలవో వాటికన్నిటికిని సరిపోవు ఖద్దరు సరకును వస్త్రాలయము అమ్మగల్గుటయే అని నివేదికలో తెలుపబడినది, [illegible] నిజాంరాష్ట్రీయులు గర్వింపదగిన [illegible], వస్త్రాలయము వారు [illegible] ఖద్దరుసరకులలో, ఉన్ని [illegible] తనవంతు దేశీయ మైనదని నివేదికలో తెలు[illegible] మొదటి సంవత్సరము రాష్ట్ర[illegible] వస్త్రాలయము [illegible] సరకులలో సుమారు [illegible] రెండవసంవత్స[illegible] ఖద్దరు [illegible] ప్రోత్సాహముగా, పట్టణ[illegible] ఈరాష్ట్రమందు ఖద్దరు ఎట్లువృద్ధిచెందగలదో దీనివలన సూచితమగుచున్నది. శ్రీమతి సరోజినీదేవి హైదరాబాదులోనున్న ఖాదీవస్త్రాలయమును సందర్శించినప్పుడు కరీంనగరములో తయారగు ఖద్దరునుగూర్చి గావించిన ప్రశంసయు ఈరాష్ట్రమందు ఖద్దరువ్యాప్తికి ఆశను కల్పించుచున్నది. “కరీంనగరుజిల్లాలో తయారుచేయబడిన ఖద్దరు భారతదేశమందుతక్కిన భాగములలో చేయబడు అటువంటిరకములతో సరిగా తులతూగుచున్నద”ని దేవిగారు చెప్పిరి.

మ. ఘ. వ. నిజాంప్రభువుగారి రాష్ట్రమందు ఖద్దరువ్యాప్తికి అనుకూలించు ముఖ్యవిషయము మరియొకటిగలదు. ఇచ్చట ఖద్దరుసరుకు ధరను తగ్గించిన కారణములలో ప్రత్తిధరతగ్గుటతోపాటు వడుకువారియొక్కయు నేయువారియొక్కయు పనితనపు నేర్పు వృద్ధియగుటయు, వారి పరస్పరానుకూల్య భావమున్ను చేరియున్నవి. ఇవి శాశ్వతముగ నుండగల విషయములు, నిజాంసంస్థానము గర్వింపదగిన విషయములు. ఈ కారణములు పైచెప్పబడిన యితర కారణములతోకలిసి స్థానిక ఖాదీవస్త్రాలయమువారిని వివిధస్థలములలో ఏజంట్లనేర్పరచి ఖద్దరు వాడుకను ఎక్కువజేయ ప్రోత్సహించినవి. ఇప్పుడు ఔరంగాబాదు, నాందేడు, జాల్నా, అంబాజోగల్, హింగోలి, నిజామాబాదు—ఈ స్థలములలో ఏజన్సీలుగలవు.

ఒక్క ఖాదీవస్త్రాలయముయొక్క ప్రయత్నమువలన ఈ రాష్ట్రమందు ఖద్దరువ్యాప్తి యింత వృద్ధియైనప్పుడు, ప్రభుత్వమువారి ప్రోత్సాహమున్నచో ఇంకెంత వృద్ధిగానచ్చునో సులువుగా ఊహింపగలము. కాబట్టియే నివేదికలో మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారి ప్రోత్సాహము ఖాదీవస్త్రాలయమువారిచే అపేక్షింపబడినది. ఇప్పుడు మ. ప్రభుత్వమువారు ఆజ్ఞాపత్రమున్నను [illegible] ఖద్దరు [illegible] ఈ రాష్ట్రమందు ఒకచోటనుండి మరియొకచోటికి అడసపుశుల్కమియు లేకుండ గొనిపోవుటకు వీలుగల్పించి యున్నారు. ఇది ఖాదీవస్త్రాలయమువారి ప్రయత్నములకు చాలతోడ్పడినది. ‘అయినను ప్రభుత్వమువారు తలచుచో ఈ రాష్ట్రమందు ఖద్దరువ్యాప్తికి ఇంకను ఎక్కువగ తోడ్పడవచ్చునని సూచింపబడుచున్నది. మైసూరు సంస్థానమందు మునిసిపాలిటీ, వైద్యాలయములు మొదలగు ప్రభుత్వసంస్థలు ఆ సంస్థానమందు చేయింపబడిన ఖద్దరును ఉపయోగించుచు ప్రోత్సాహమొసగుచున్నవి. మైసూరు దివాను సర్ మీర్జా యిస్మాయిల్ గారు కూడ మైసూరు ఖద్దరు ధరించి రెండవగుండ్రబల్లసభకు పోయి మాన్యదృష్టినాకర్షించిరని తెలుపబడినది. ఈ విధముగ మనప్రభుత్వమువారుగూడ ఈ రాష్ట్రమందు ఖద్దరుకెందుకు ప్రోత్సాహమీయరాదు?

ఖద్దరన్న ఈరాష్ట్రమందు ప్రభుత్వోద్యోగులు అనుమానదృష్టితో చూచునట్లు తెలుపబడినది. ఇందుకు కారణమేమి? బ్రిటిషిండియాలో కన్న వో కాంగ్రెసువారు పుట్టించిన శాసనోల్లంఘనోద్యమములో చేరినవారందరు ఖద్దరు నియతముగా ధరించుటచే, ఖద్దరు ధరించువారు శాసనోల్లంఘనముకు ప్రోత్సాహమిచ్చుచున్నారను అనుమానము అట్టి ప్రభుత్వమువారికి కుంపవచ్చును. మనరాష్ట్రములో కాంగ్రెసువారు అవలంబించు శాసనోల్లంఘనమేలేదు. ముందెలులేని శాసనోల్లంఘనము ఖద్దరు ధరించుటచే పుట్టవచ్చునని తలచుటకుగూడ వీలులేదు. బ్రిటిషిండియాలో శాసనోల్లంఘనము ప్రారంభించుటకు కారణము వేఱు, ఖద్దరు ధారణమే మాత్రమునదానికి పురిగొల్పియుండలేదు.

ఈ విధముగ ఖద్దరువలన ఉపద్రవములు కలగ పోవుటయేగాక దానివలన ప్రభుత్వమునకే ఎక్కువ సుఖముగల్గును. యంత్రములసహాయముతో గుడ్డలను తయారుచేయుచోట్ల పనివాండ్రకును యజమానులకును ఏర్పడు సంఘర్షణలును, పనివాండ్రయొక్క దుర్భర కష్టములును ఆచోట్లనొని ప్రభుత్వములను పవిధముగ చిక్కు బెట్టుచున్నవో మనము చూచుచునే యున్నాము. సంఘర్షణలలో మధ్యవర్తిత్వముచేయుట పెద్దచిక్కు. యంత్రవృద్ధివలన తుదకు పనివాండ్ర అవసరము నానాటికి తగ్గుచుండినచో వారిలో నిరుద్యోగమేర్పడును. అప్పుడు వారి ప్రాణరక్షణార్థమై ప్రభుత్వమువారు ఇతరదేశములలోవలె ‹అనెంప్లాయిమెంటుడోల్సు› వంటివాటితో సాయముచేయవలసినచిక్కు వచ్చును. పలువురు అర్థశాస్త్రవేత్తలు చెప్పిన విషయములను క్రోడీకరించి ఆలోచించినచో, యంత్రపరిశ్రమలకన్న చేతిపనులవల్లనే సుఖమెక్కువయని స్పష్టమగును. కాబట్టి మన ప్రభుత్వమువారు ఈరాష్ట్రములో నూలు, నేతలవిషయమున యంత్రపరిశ్రమలకు ప్రోత్సాహము నిచ్చుటకుబదులు చేతిపనులకే ప్రోత్సాహమిచ్చుట మంచిదని మా అభిప్రాయము. అందులో, అనేక విధముల ఖద్దరుపరిశ్రమ వృద్ధిపొంది అధిక ప్రశంసాపాత్రమగుటకు అనుకూల పరిస్థితులు ఈరాష్ట్రమందుండ, ఇట్టి అవకాశమును త్రోసివైచుట యుక్తముగాదు. మన ప్రభుత్వమువారు యంత్రముల స్థాపింపదలచుకున్నను, ఖద్దరును ప్రోత్సహించుటవల్ల మనరాష్ట్రమందు విశేషముగా పైరవు ప్రత్తి యిచ్చటనే అధికముగ ఉపయోగింపబడి, యిచటి పనివాండ్రకు పనిగల్పించి ఇచట దారిద్ర్యాధిక్యమువలన కలుగు అశాంతిని లేకుండజేసి సుఖమును నెలకొల్పగలదు. కావున మ. ఘ. వ. నిజాంరాష్ట్రమందు ప్రభుత్వమువారును [illegible] త్వరలో వృద్ధి [illegible] హృదయపూర్వకమగు ప్రోత్సాహము నిచ్చుటయుక్తమని కోరదగినది.

తెలియనిచోట వేలుపెట్టువారు

జూను ౧౬ వ తేదివారు [illegible] కమిటీ కూడినప్పుడు [illegible] సంస్థానాధిపతుల అభిప్రాయముల విషయమున [illegible] ఫెడరేషనువలన [illegible] తెలిసికొనకయే సంస్థానాధిపతులు ఫెడరేషనులో చేరదలచినారని ఊహి[illegible] అభిప్రాయము [illegible] ప్రశ్నలకు వారు క్రింది విషయములకు జవాబిచ్చిరి [illegible] ఫెడరేషను గట్టిదికాదు, శాశ్వతముకాదు. [illegible] బలవంతముగ దానిని ప్రవేశ పెట్టదలచిన [illegible] ఇప్పుడుండు యిండియా ప్రభుత్వముతో కలిసి [illegible] చేయుటకు యిష్టములేదని సంస్థానాధిపతులు ప్రకటించిరి [illegible] అభిప్రాయము మార్చుకొని ఫెడరేషను కోరిరి. ౧౯[illegible] సంస్థానములు ఫెడరేషను కోరియుండెను [illegible] పరిస్థితులు మారినను [illegible] హైదరాబాదు [illegible] సంస్థానాధిపతులు [illegible] ప్రకటనను [illegible] ఫెడరేషనును [illegible] సూచించిరి [illegible] అడిగినను [illegible] చెప్పిన అభిప్రాయ[illegible] చెప్పుచున్నారు.

స్థానిక వార్తలు

జిల్లా పట్టణములకునీరు, మురుగు కాల్వ లవసతులు

మొత్తము ౬౦ లక్షల రూపాయల ఖర్చు

మ. ఘ. వ. నిజాం రాష్ట్రములో ఏడు ముఖ్యమైన జిల్లా పట్టణములకు నీటివసతిని, మురుగుకాల్వల వసతులను కల్పించుటకై ఈమధ్య తయారుచేసి పంపబడిన స్కీములు ప్రభుత్వమువారిచే ఆమోదింపబడినవి వాటికిగాను ౬౦ లక్షల రూపాయలు పట్టును.

మంజూరు చేయబడిన మొత్తములో ౧౦ లక్షలు మాత్రము ఔరంగాబాదు, నాందేడు, రాయచూరు, లాతూరు, వరంగల్లు, నాందేడు, ఖమ్మంమెట్టు పట్టణములలో మురుగు కాల్వల సౌకర్యములను బాగుచేయుటకై వ్యయము చేయబడవలెను. మిగిలిన ౫౦ లక్షల రూపాయలు ఈ చోట్లలో ప్రస్తుతమున్నందు మంచినీటి సౌకర్యములను నవీనము చేయుటకు వాడబడవలెను. వరంగల్లు, ఔరంగాబాదు రాయచూరులలో ఏర్పరుపబడు నీటిసౌకర్యములు తక్కినచోట్లలోని వాటికంటె గొప్పవిగ నుండును. వాటి కొక్కొక్కదానికి ౧౦ లక్షల రూపాయలు కావచ్చును.

హరిజన సేవకసమితి సంపూర్ణ సమావేశము

౧౯౩౬ జూను ౧౬ వ తేదినాడు దేవిదీన్ బాగులో జరిగిన హరిజన సేవకసమితి యొక్క సంపూర్ణ సమావేశము (జనరల్ బాడీ మీటింగు) లో క్రింది తీర్మానములు చేయబడెను:—

(౧) [illegible] గారు మృతులైనందుకు [illegible] సమావేశము [illegible] దుఃఖించుచున్నారు. [illegible] వారి ఆరోగ్యము బాగుపడునట్లు భగవంతుని ప్రార్థించుచున్నారు.

(౨) హైదరాబాదు హరిజన సేవకసమితి [illegible] అస్పృశ్యత సేవకసంఘమునకు చేర్చవలెనని తీర్మానించుచు ఈసభవారు సదరు తీర్మానమును [illegible] కార్యదర్శి (జనరల్ సెక్రటరీ) అధికారము [illegible] చున్నారు.

హైకోర్టు జడ్జిలను వంచింప యత్నించుట

[illegible] ప్రథానసిటీ మేజిస్ట్రేటుగు వార్లీ మహీంద్రి ఖాను గారు మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమునందు ఇద్దరు ప్రసిద్ధులగు అధికారులను వంచింప యత్నించెనని, ఇద్దరు హైకోర్టు జడ్జిల [illegible] యత్నించెనని [illegible] ములను మోపినారు. ఔరంగాబాదు [illegible] మేజిస్ట్రేటును [illegible] గారు సాక్ష్యమిచ్చుచు తాను [illegible] బాదును [illegible] రాలేదనియు, [illegible] [illegible] [illegible] ఔరంగాబాదు [illegible] [illegible] యొక్క [illegible] పడెను.

అడిగిన డబ్బియలేదని హత్య

జూను ౧౨ వ తేది సోమవారం రాత్రి [illegible] [illegible] ౧౫ [illegible] గల [illegible] తో [illegible] ఆమె [illegible] ఉంటుండెను. [illegible] [illegible] ముసలివాడు కన్పించవం [illegible] [illegible] తో వెడలెను. [illegible] [illegible] రము అరెస్టు చేయబడెను. విచారింపగా [illegible] అడిగిన కొంత డబ్బి [illegible] [illegible] [illegible] ఈ [illegible] [illegible] [illegible] మునకు [illegible] చుండెను.

జెంకను చంపిన నేరముపై [illegible]

[illegible] గారి జింక [illegible] [illegible] చంపినందుకు [illegible] [illegible] [illegible] మేజిస్ట్రేటుగు [illegible] అందర్నను గారి ఎదుట పెట్టి, మరికొంత పరిశోధనకై పోలీసువారు నేరస్థుని హవాలాయందుంచుకొనియున్నారు.

మోటారు ప్రమాదము

నేడు ౧౨ గంటలకు అబిడ్ షాపుకడ్డ ౧౯౫౭ సికింద్రాబాదు నంబరుగల మోటరు కారును ఇంగ్లీషు దొరసాని తోలుచుండగా [illegible] తగిలి దెబ్బలు కొంచెముగా తగిలినవి. పిల్ల కాయను ఆసుపత్రికి తీసికొనిపొమ్మని అచ్చట గుమికూడిన జనులు చెప్పగా దొరసానిచటనిలిచి [illegible] పోలీసువారిని పిలువుడు నేను ఆసుపత్రికి తీసుకపోను"

హైదరాబాదుకు క్రీడారంగము

రూ ౮ లక్షల ఖర్చు

ఫుట్ బాలు, టెన్నిసు, మొదలగు ఆట పందెములకు జరుపుట, హైదరాబాదుకు సంబంధించిన [illegible] లేకపోవుటయు అందుకలన హైద్రాబాదునుండి సికింద్రాబాదు పోవలసివచ్చుటయు—ఈ కష్టము హైద్రాబాదు క్రీడా సక్తులను కలత పెట్టిన ఫలితముగా ఇప్పుడు ప్రభుత్వమువారీ విషయమును ఆలోచించుచున్నారు. ఈమధ్య ప్రభుత్వమువారు హైద్రాబాదుకు క్రీడారంగము నేర్పరచు విషయమును పైవికశాఖలో [illegible] లెఫ్టెనెంటు కర్నల్ సి. ఆర్. పి. [illegible] గారును కాడిక్ బేగ్ గారును, [illegible] శాఖలో [illegible] యస్. యం. హాడీ గారును, సిటీ ఇంప్రూవుమెంటు బోర్డుయొక్క సూపరింటెండింగు యింజినీరగు మెహదాలీ [illegible] గారును, నీటిపనుల శాఖ [illegible] ఫరీమాన్ [illegible] గారును కూడిన ఒక కమిటీ విచారణకై ఏర్పరచిరి. ఈ కమిటీవారు అనేక సూచనలను చక్కగా ఆలోచించి కడకొక స్కీము తయారుచేసినారు.

౮ లక్షల రూపాయలు [illegible] అంచనా వేయబడిన ఈస్కీము ప్రకారము క్రీడారంగము నేర్పరచు విషయమును ప్రభుత్వము వారు ఆలోచించుచున్నారు. ఇందుకుగాను సికింద్రాబాదు హైద్రాబాదుల మధ్య హుసేన్ సాగర్ చెరువునకు తూర్పులో ౧౨౫ ఎకరముల కొలమును ప్రభుత్వమువారు సుమారు రూ. ౨౫,౦౦౦ లకు కొనవలసియుండును. [illegible] [illegible] [illegible] సమము చేయుటకు రూ. ౭౫,౦౦౦ లు [illegible] అయునది. ఈ [illegible] [illegible] రెండు [illegible] మొత్తములో [illegible] ఆ స్థలమునందు హైదరాబాదు ప్రక్క [illegible] ఒక [illegible] సికింద్రాబాదు ప్రక్క [illegible] [illegible] మధ్య [illegible] [illegible] [illegible] ఫుట్ బాలు రంగములను, [illegible] టెన్నిసు రంగములను ఏర్పరచుటకు ఖర్చు చేయుదురు.

కాంగ్రెసు జెండాలో దోషంలేదు

కలకత్తా ఆల్బర్టు [illegible] పోలీసువారి [illegible] ప్రధాన రాజధాని మేజిస్ట్రేటుకు [illegible] కాంగ్రెసు జండాలను జూను ౧౬ మొదలు [illegible] సూచనని కార్పొరేషను [illegible] అఫీసరును [illegible] కోరెను. కాంగ్రెసు జండాల [illegible] కలభా జరుగునని [illegible] మేజిస్ట్రేటుగారు జెండా ఎత్తునప్పుడు కలభా జరుగకుండ చూచుట పోలీసుల [illegible] [illegible] [illegible] ప్రకారము కార్పొరేషను ఆఫీసరు [illegible] నిరాకరించెను.

హైదరాబాదు హరిజన సేవకసమితి

శ్రీయుత హన్మంతరెడ్డిగారు హరిజన సేవకసమితి [illegible] మున నిజాం ఆబాదు జిల్లాయందలి ఆర్మూరు తాలూకాయం [illegible] ప్రచారము గావించుచున్నారు. అస్పృశ్యతా నివారణ సంఘ నియమానుసారము ప్రచారము గావించుచు [illegible] [illegible] [illegible] చందాలు ప్రోగుగావించిరి దాతలకందరికి సంఘము పక్షమున కృతజ్ఞత నర్పించుచున్నాము.—

శ్రీయుత: బి. వెంకటభూమారెడ్డిగారు సర్దేశ్ముఖు ఆర్మూరు:		౧౦-౦-౦
శ్రీమతి [illegible] బాయిగారు (భూమారెడ్డిగారి ధర్మపత్ని)		౬-౦-౦
శ్రీయుత గంగారెడ్డిగారు.		౩-౦-౦
శ్రీమతి రాజవమ్మాబాయిగారు (గంగారెడ్డిగారి ధర్మపత్ని)		౩-౦-౦
శ్రీయుత గోపికిషన్ గారు కలికోట (పోలీసుపటేలు)		౧-౦-౦
,,	వేగూరు [illegible] గారు కలికోట	౩-౦-౦
,,	నర్సింహారెడ్డిగారు పేర్కిట	౨-౦-౦
,,	నర్సింహారెడ్డిగారు ఈసెపల్లి	౬-౦-౦
,,	నర్సారెడ్డిగారు అంకాపురము	౩-౦-౦
,,	గోపాలుగారు ఆలూరు	౨-౦-౦
,,	వెంకటరెడ్డి [illegible] గారు నల్లూరు	౩-౦-౦
,,	బుచ్చారెడ్డిగారు వకీలు ఆర్మూరు	౧-౦-౦
,,	నారాయణరెడ్డిగారు జలాల్ పురము	౧-౦-౦
,,	హన్మంతరెడ్డిగారు వకీలు ఆర్మూరు	౩-౦-౦

(సశేషము)

హెచ్చరిక

ఇందువలన సమస్త జనులకు తెలుపునది యేమనగా నేను చ ౬ అమర్దాదు సన్ ౧౩౪౫ ఫసలి తారీఖున జిల్లా నల్లగొండలో పనియున్నందున చ ౪ అమర్దాదు తారీఖున పగలు ౨ గంటలకు అఫ్జలుగంజు నందు హైదరాబాద మొ [illegible] మోటరుబస్సు [illegible] లో సవారియై నల్లగొండకు వస్తువుండగా మార్గ [illegible] [illegible] పోయినది [illegible] దానిలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] (వెంకటేశ్వరరావు) వకీలు అనిమానప్రావు [illegible] [illegible] [illegible] ౧౨౪౧ రూపాయలుగల [illegible] [illegible] కొన్ని [illegible] తు సనదు మొదలైనవి వుండినవి. [illegible] రికి దొరికినను వారు మాకు తెచ్చియిచ్చినచో ౧౦౦ నూరు రూపాయిలు యినాము ఇయ్యగలము. క్రింది అడ్రసుకు [illegible] తెలిపితే మేమువచ్చి యినాం యిచ్చి తెచ్చుకోగలము.

చ ౬ అమర్దాదు సన్ ౧౩౪౫ ఫసలి

వెంకటేశ్వరరావు దేశముఖు, వకీలు

[illegible] రావు దేశముఖు, [illegible]

మోహనాబాయి [illegible]

[illegible] తాలూకా [illegible] జిల్లా నల్లగొండ [illegible]

పల్లెటూరి ప్రజల నివేదనము

మధిర రామభజన మొకద్దమాతీర్పు

చెన్నూరు గ్రామమునందు ప్రభుత్వమువారి ఆజ్ఞ పొందకనే రామభజన చేసిరను నేరమునకై కొందరిని పోలీసువారు నిందితులుగాజేసి మధిరమున్సిఫీలో చాలానుచేసి యుండిరి. ఆకేసును గురించి విచారణ పూర్తియైనది. క్రొత్తవారి తీర్పునిమ్మిత్తము తెనుగున అనువదించబడినది:—

మధిరమున్సిఫ్ న్యాయస్థానముయొక్క ఫైసలా

తీర్పు

నెంబరు ౹౧ సన్ ౧౩౪౨ ఫ. తా॥ ౨౦ తీరు ౧౩౪౨ ఫ.

మౌల్వీ మహమ్మదు అబ్దుల్ బాసిత్

మున్సిఫ్‌గారి న్యాయస్థానము.

ఫిర్యాది:

సర్కారు అలీ జన్ పోలీసుక్లార్కు:

నిందితులు

పసుమర్తి సుబ్బయ్య మొదలైనవారు:

నేరము

ప్రభుత్వమువారి ఫర్మానాను ఉల్లంఘించు దఫా ౧౬౮ తాజీరాత్

పోలీసు హైరవికోర్టు గారును. నిందితులు వకీలు యుక్తముగాను హాజరైయున్నారు. ఉభయసాక్ష్యము(సఫాయి)లో ఇద్దరు సాక్షులను తీసికొని సాక్ష్యము పూర్తిచేయబడినది. బహాసు వినుట జరిగినది.

తీర్పు

నిందితులు, మధిర తాలూకాలోని చెన్నూరు గ్రామములో ఒక మతసంబంధమైన ఊరేగింపు సర్కారువారి అనుమతిలేకయే చేసినందున వారు, జరీదాఫీగామియా తాకీదు ౧ తీరు సన్ ౧౩౪౨ ఫసలి జరీ ౨౦ వం. నెలలో ప్రకటింపబడిన శ్రీప్రభువుగారి ఆజ్ఞను ఉల్లంఘించినవారైనారు. కనుక వారి పై సర్కారువారి తాజీరాత్ (శిక్షాస్మృతి) యొక్క ౧౬౮ దఫా ప్రకారము శిక్షార్హులని నిందితులపైన నేరము ఆరోపింపబడినది.

ఏవిధి నిందితులిచ్చిన జవాబుయొక్క సారాంశము ఏమనగా, మత సంబంధమైన ఊరేగింపు జరుగలేదు. గ్రామములో అడుగు వేయుటకు ఆసనాటు ఆసరము మెండలేదు. కొన్ని మాసములక్రింద ఒక జ్యోతిష్కుడు వీరోగొప్ప కుమారు గ్రామిరాన రాజోపద్రవమున్నదని చెప్పియుండినందున జనులకు భీతికలిగినది. దైర్యముకొరకై భజనచేయుచు అడుగు వేయుచు జనులు గ్రామములో తిరుగుచుండిరి. నిందితులకు ఒక సంబంధము మరియు పాలుచేసి యుండలేదు. దానిలో ఇతరులు నేను సంగతి కలదని చెప్పుచున్నారు. ముసలిమ్ఖానా (?) పోలీసువారి పక్షమున మొదటి ఇద్దరు సాక్షులవాజ్మూలములు అయినవి. ఈసాక్ష్యములవలన వారికి జనతో ఊరేగింపు ఆరంభించబడినదియు, దానితో తెప్పకూడ ఉండెననియు, జనులు భజన చేయుచు గ్రామములో తిరుగుచుండిరనియు వారిలో నిందితులుకూడ చేయుచుండిరనియు తెలియుచున్నది. సాక్ష్యము అయినతరువాత ౧౬౮ దఫాక్రింద నేరారోపణ చేయబడెను, నిందితులు అభియోగ జవాబు తీసికొనబడినది. ఇం కేసులో, ఫౌజ్దారీ జాబితా ౨౫౨ దఫా ప్రకారము ప్రశ్నలు కూడ వేయబడినవి. నిందితులు జవాబు చెప్పుటలో మొదటి వ్యక్తులనే మరల చెప్పిరి. ఊరేగింపునకు సంబంధించిన ప్రత్యేకత ఏమియు చెప్పియుండలేదు, ఉభయసాక్ష్యములో ఇద్దరు సాక్షులను తీసికొనబడినది. ఈ ఊరేగింపు [illegible] సంబంధమైనది కానిదనియు గ్రామములో అడుగు [illegible] చెప్పుకొను మెండెననియు వారిలో నిందితులుకూడ చేయుచుండిరనియు ఇతరాతులతో చెప్పబడినది.

ఇక ప్రస్తుతము పక్షముల వాదము ఏమనగా పోలీసు వారు ఊరేగింపు [illegible] చెప్పుచున్నారు. అది మతసంబంధమైనదని [illegible] తెలియును. అయితే ఈ అంశము [illegible] గ్రామములో తిరుగుచుండిరని. దీనికి వచ్చి చెప్పబడిన ఫర్మానా హెచ్చరికను సంబంధించదు.

పైన చెప్పబడిన ఫర్మానా (ఉపాధ్యాయము)లో మతసంబంధము" అనుమాటకు వ్యాఖ్యానము ప్రకటించలేదు, కనుక ఈ శబ్దమునకు సాధారణముగా జనులు అనుకొను అర్థమే చెప్పవలసి యుండును. ఏయూరేగింపుయొక్క సంబంధము మనుష్యుల విశ్వాసముపైన ఆధారపడియుండి ఆరాధనాపద్ధతిలో ముక్తి కొరకు చేయబడు పద్ధతిలోనుండునో, అట్టియూరేగింపు మత సంబంధమైనదేకాని శాస్త్ర సంబంధమైన విధుల ప్రకారముండినను సరే ఉండకపోయినను సరే మతసంబంధమైన యూరేగింపు అనిపించుకొనును. ఏలయనగా హిందూ మతమునందును, మహమ్మదీయ మతమునందును ఇతరమతము లందును ఎన్నియో ఆచారవ్యవహారములు యథార్థమైన మతమునకు సంబంధించనివి ఏర్పడియున్నవి. ఎన్నియో ఆచారములు కేవలము నూతనముగా ఏర్పడినవికూడ కలవు. తుపాను రావునను భయముచేత దానియొక్క ఫలితములను తొలగించు ఉద్దేశముతో, తమవిశ్వాసముల ననుసరించి ఈయూరేగింపు జరుపబడినట్లు నిందితుల వాఙ్మూలములవలన స్పష్టమగుచున్నది హిందువులలో జరుగుచున్న మతసంబంధమైన ఊరేగింపులలో కొనవచ్చు విధానములన్నియు. లేకపోయిన లేకపోవచ్చును, అయినను, రాజోపద్రవ దైవికమగు ఆపదను తొలగించుటకే ఈకార్యము జరుపుటకు ముఖ్యముగా ఉద్దేశింపబడి యుండెను. కనుక నాకు తోచినంతవరకు విచారింపగా ఈయూరేగింపు మతసంబంధమైనది కాదనుటకు కారణము లేదు. కనుక నిందితులను, సర్కారు అలీవారి తాజీరాత్ యొక్క ౧౬౮ దఫా ప్రకారము శిక్ష పొందదగిన ఊరేగింపుజరిపిన నేరముచేసినవారిగా నిర్ణయించుచున్నాను నిందితులు తెచ్చుకొనిన సాక్ష్యము చాలియుండలేదు, ఈసాక్ష్యము కొంతవరకు వారు చెప్పిన జవాబునకే విరుద్ధముగా నున్నది. ఈ యూరేగింపు ఆటలు వినోదము కొరకు ఉద్దేశింపబడినది ఏమాత్రము కాదు, రాజోపద్రవ ఆపదను నివారించుకొనుటయు, భజనచేసి భగవంతుని సహాయమును పొందుట ఈ యూరేగింపుయొక్క ఉద్దేశమై యుండెను. అయినప్పటికిని, నిందితులను దృష్టియందుంచియు, నిందితులు గ్రామస్థులును ప్రభుత్వమువారి నిబంధనలను హుకుములను బాగుగా ఎరుగని వారును అయినందునను, నా యభిప్రాయమున వీరికి ఫౌజ్దారీ జాబితాలోని ౫౬౨ దఫాలోగల యనుకూలతను కలిగించుట మంచిదని తోచుచున్నది.

కనుక ఆజ్ఞయివ్వుట ఏమనగా,

నిందితులు సర్కారు అలీవారి తాజీరాతుయొక్క ౧౬౮ దఫా ప్రకారము నేరస్థులు. ముందు ప్రభుత్వాజ్ఞలను ఉల్లంఘించమనియు, సత్ప్రవర్తనము కలవారై యుండెదమనియు, ఇట్టి విషయములను కానీయమని కట్టుబడి వ్రాసి యిచ్చిన యెడల తే అప్పుడు రాగలమనియు ౧౦౦ల పూచీకత్తు ఇచ్చిన యెడల వారిని విముక్తుల చేయవలెను.

ఒక పోలీసుపటేలు చిక్కు

ఎర్రాజిపురపు పోలీసుపటేలుగా నుండిన నారాయణ రెడ్డిగారు ను. రా. శ్రీ. మాడపాటి హనుమంతరావుగారి సన్నిధికి సన్ ౧౩౪౨ ఫసలి తేదిగల ఈ క్రిందిజాబును పంపుకొన్నారు.

గత రెండు సంవత్సరముల నుండి ఎర్రాజిపురము పోలీసుపటేలుగా పనిచేయుచుంటిని. నాకు గ్రామాధికారులగు పటేలుపట్వారీల మూలముగా అధికారులు చేయించు అక్రమములు వచ్చెను. కనుక, ఎల్లప్పుడు నా అసమ్మతి తెలుపుచు వచ్చితిని.

గడచిన అజూరుదెల (౨౧) తేదీన, ఇనటి బలోత్తా దారులు తమకష్టములు తెలుపుటకు చట్టప్రకారము కూలి యిచ్చుటకు ఏర్పాటు చేయవలసినదని అర్జీలు తాలూకాదారు గారికి పంపుకొనిన విషయసంగతి, ఆర్దిబెహెస్తు (౧౧) బుధవారము ప్రకటింపబడిన గోలకొండపత్రికలో "రైతుల మొర" అను శీర్షికతో ప్రచురింపబడిన వ్యాసము పత్రికా పాఠకులకు విదితమే.

సుమారు రెండువారముల క్రిందట యిచటి పట్వారీగారు పైరెండుపనులను పోలీసుపటేలుగారే కారకులని తహసీలుదారుగారితో తెలుప, వారు దస్తరము తెప్పించి స్వహస్తాల కల్పనంబులచే గోరంతలు కొండంతలుచేసి పనిచేయుజాలరని మొహతల్ జేసినారు. మా "పట్టేల్" బాలకిష్ట చదువ రానివారు గూడ పటేలుగిరి చేయుచున్నారు. వారేల! మొహతల్ను అక్కలుకోర్లో! తమవంటివారలను వేరుగా చెప్పనక్కరలేదు. మొహతల్తో నాపని పూర్తికాలేదట; ఎచటగూడ సర్కారీ వుద్యోగము దొరకకుండ ఏర్పాటు చేసెదరట! ముందు జరుగబోవునది యీశ్వరునకెరుక! ఇది బలోత్తాదారుల యిక్కట్టుల మాప యత్నించినదానికి ఫలము.

ఈతాలూకాలో జమాబందికర్చులు, పూరకర్చులు అని నానాపేరులతో సుమారు ౩౦౦ ౬ గ్రామోద్యోగులు వసూలుచేసి కొంత తామనుభవించి మరికొంత క్రింది అధికారులకు మామూలులని యిచ్చుచున్నారు. ఇదిగాక బలోత్తాదారులనుండి వెట్టి, వరకులనుండి "సాదర్" వుచితముగానే అధికారులు తీసికొనుచున్నారు. వీటిని రొక్కరన పరిష్కరించిన నాగరికతే అనుభవింపవలసి వచ్చుచున్నది. పైసంగతులు మీరు మిక్కిలి నాకంటె అధికారి వచ్చి విచారించిన బయలుపడును. ఏలయన క్రిందిఅధికారులు విద్యాహీనులగు రైతుల బెదరించి సాక్ష్యము జెప్పనీయరు: గనుక, ప్రభుత్వమువారు తాలూకాకొక సి. ఐ. డి. సంఘము నేర్పరచి అక్రమముల తెలిసికొని తగుఏర్పాటు చేసిన బాగుండెడిది. ప్రస్తుతము నేను గ్రామమునవేమన ఈతాలూకాయందలి బలోత్తాదారులు వుచితముగానే పని చేయుచున్నారు. నేను మాతాలూకా బలోత్తాదారుల కష్టముల మాప యత్నింపగోరుచున్నాను.

మ. ఎర్రాజిపురము, తా. పహాడ, జిల్లా ఖమ్మమ్మెట్టు, ఇలాక సరఫ్‌ఖాసు (సొప్టు బాలాసర)ము	ఇట్లు నారాయణరెడ్డి.

పార్లమెంటులో ఇండియా విషయములు

(అ. ప్రె.) జూను ౧౩ లండను

జాయింటు కమిటీ

లండను పార్లమెంటు ప్రజాసభ (కామన్సు)లో థామసుగారడిగిన ప్రశ్నకు క్రిందికార్యదర్శి (అండర్ సెక్రెటరీ) యగు బట్లరుగారు ఇండియాలో కౌన్సిలు యొక్క ఏసభ్యుడుగాని జాయింటు సెలెక్టు కమిటీకి హాజరగుటలేదని చెప్పిరి. సంయుక్త రాష్ట్రముల గవర్నరుగారిని సెలెక్టుకమిటీ విచారణను గూర్చి సలహా అడుగగా ఆగవర్నరు అందుకై తన ఉద్యోగమునకు రాజీనామా నిచ్చిరి.

అసత్యవార్తా ప్రచార విషయ చర్య

పత్రికలలో అసత్యవార్తలను వ్యాపింపజేయు దలంపుతో ఒకపత్రమును ప్రకటించి పంచిపెట్టుటకు కారకులగువారిని ప్రాసెక్యూటు చేయువిషయమున యిండియా ప్రభుత్వమువారికేమి సలహా యీయబడెను అని హైకుదొరగా రడుగగా బట్లరుగారు అటువంటి సలహా లేనియు పంపబడలేదనిరి.

మినర్వాప్రెస్సును ధరావత్తుకోరుటెందుకు?

కాంగ్రెసువారు కాన్పూరులో జరిగిన గలభాను విచారించుటకై నియమించిన ... గావించిన నివేదికను అచ్చువేసినందుకు ధరావత్తు కట్టవలసినదని మినర్వాప్రెస్సును ఉత్తరువుచేయుటకు అలహాబాదుజిల్లా మేజిస్ట్రేటుకు ఆధారమేమియని ... నివేదికలో ప్రభుత్వమును నిందపాలు ... గలవు. మరియు ఆందు ... సవిశేషముగ ... బడియున్నది. ... వారికి గతవిషయములన్నియు జ్ఞప్తికి ... హిందూమతసంఘములవారి క్రోధభావములు వృద్ధిజెంద వచ్చును. ఇది అలహాబాదు ప్రభుత్వమువారి అభిప్రాయము. ఇట్టి అభిప్రాయమువల్లనే ధరావత్తుకోరబడెనని బట్లరుగారు ప్రత్యుత్తరమిచ్చిరి. అంతటితో ఆగకబట్లరు దొరగారు "సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారి చర్యను నేను పూర్ణముగా అవలంబించినాను. విచారణ జరుపవలెనని ఆలోచించుటకు నేను సంసిద్ధుడనుగాను. కావలెనన్న మినర్వాప్రెస్సు హైకోర్టుకు అప్పీలు చేసికొనవచ్చును." అని ముగించిరి.

కోటడార్పెచ్చులు ... ఉన్నదా?

[illegible] ... ఇండియా ప్రభుత్వ ... (గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆక్టు, ౧౯౧౯) లోను ... (... ఆక్టు ౧౯...) లోను ... ప్రకారము కోర ... [illegible] ... బట్లరుగారు ... చెప్పిరి.

... విమానయానము

[illegible] ... ఇండియా ... "ఇండియన్ ఏర్ వేస్" కంపెనీతో ... జరుగును అని బట్లరుగారు ... ప్రశ్నకు సమాధాన మిచ్చిరి.

—ఉ—

కర్ణాట రాష్ట్ర నిర్మాణాందోళన

లండన్ రాయబారులు

కర్ణాటక సమ్మేళన సమావేశ కార్యనిర్వాహక సంఘము ధార్వారులో ౭ తేది సమావేశమై యీక్రింది తీర్మానముల నామోదించెను.

ప్రస్తుతము కన్నడభాష ఉచ్చరించు జిల్లాలన్నియు వివిధరాష్ట్రములలో చేర్చబడియున్నవి. బొంబాయి, మద్రాసు రాష్ట్రములలోను కూర్గు సంస్థానములోను యీ జిల్లాలుగలవు. నూతన సంస్కరణములలో వీటినన్నిటిని ఏకరాష్ట్రముగా చేర్పవలెనని యీ సభవారు కోరుచున్నారు. సభవారి యభీష్టమును జాయింటుకమిటీ ఎదుట నివేదించుటకు వి. యన్. జాగ్ (యం. యల్. సి. ధార్వారు) బి. శివరావు, పాటిల్ (యల్ యల్. బి., యం. యల్. ఎ.), రాజా శ్రీనివాసరావు కర్పూరకారు గార్లను లండన్‌కు పంపుటకు యీసభవారు నిశ్చయించిరి.

౧౯౧౯ వ సం॥ ఇండియా ప్రభుత్వఆక్టు ౫౨. ఎ సెక్షను ప్రకారముగాని, లేక నూతనయాక్టులో దీనికి సంబంధించిన సెక్షను ప్రకారముగాని కర్ణాట ప్రత్యేక రాష్ట్రవిషయమై విచారణ సలుపుటకుగాను కమీషను యేర్పాటు చేయవలెనని రాజప్రతినిధిగారిని యీ సభవారు కోరుచున్నారు. ఈక్రింది ప్రముఖులు రాజ ప్రతినిధి ఎదుట సభవారి తీర్మానమును నివేదించెదరు.

డాక్టరు యు. రామారావు (మద్రాసు) బి. శివరావు, బహదూరు యస్. యన్. అంగాడి (యం. యల్. సి., (బెల్గాం), డి. వి. బెళ్వి (బెల్గాం), ఎ. బి. శెట్టి (మంగళూరు) యం. యస్. సర్దారు (...), వి. యన్. జాగ్ (యం. యల్. సి. ధార్వారు), సి. యన్. వెంకప్పయ్య (కూర్గు). టి. ... యం. సదాశివయ్య (బళ్లారి) రంగనాథ మొదలియారు (బళ్లారి), ఆరగాడె (నిలగిరి) గార్లు. (హిందు)

సైనికులకు కలితీ నెయ్యి

వార్తా ఖండనము

సిమ్లా, జూన్ ౧౦ —

ఇండియా ప్రభుత్వమిట్లు ప్రకటించుచున్నది:—

లండను "సన్ డే ఎక్స్‌ప్రెసు" పత్రికలో భారత సైనికులకీబడిన నెయ్యి చాలా ఆపత్తిపైకరముగా నున్నందున సుమారు ౩౩ లక్షల రూప్యముల నెయ్యి రద్దుచేయబడినట్లు ప్రకటింపబడినది. ఈవార్త నిరాధారము. సైనికులకొసగబడు నెయ్యి యావత్తు ఆగ్రాలో గవర్నమెంటువారి నేతి ఆగారమునుండి పోవును. కసౌలీలో శుద్ధాహార పరిశోధనాగారము అఫీసరు తనిఖీ చేయును. భారత సైనికుల విషయమై శ్రద్ధవహించుటకు ఒక ఇండియన్ అఫీసరు స్పెషలుడ్యూటీలో నున్నాడు. నెయ్యి మొత్తములో కసౌలీలో ప్రత్యేకముగా తనిఖీయగును. భారతసైనికుల కొసగు నెయ్యి శుద్ధమైనదే. దాని నెవరుగాని ఆక్షేపించినట్లుగాని నిరాకరించినట్లుగాని యెరుగము.

—

అహమ్మదాబాదు మిల్లుల దురవస్థ

అహమ్మదాబాదు మిల్లు యజమానుల సంఘముయొక్క అధ్యక్షుడగు సెఠ్ చమన్లాలు పరేఖ్ గారి మిల్లులు మూతవేయ బడునట్లు జూను ౧ వ తేది నోటీసు అంటింపబడెను. నేత శాఖలలో పనివాండ్రు ఉన్నట్లుండి పనిచేయుట పనిచేయుట ముగించినందువలన యిట్లు జరిగెను.

రాజనగర్ మిల్లులు నెం. ౧, ౩ మరియు అరియబాడి స్పిన్నింగు మిల్లును మూయబడునని చేయబడిన నోటీసులు జూను ౧౧ వ తేది తీసివేయబడెను. కారణమేమనగా మిల్లుయజమానులు పనివాండ్రకు వారుకోరిన అడ్వాన్సుల నిచ్చుటకు ఒప్పుకొనిరి.

కమర్షియలుమిల్లులో పర్మనెంటు చేయబడిన క్రొత్తపనివాండ్రు జూను ౧౨ వ తేదినాడు మిల్లుకు పోవుచుండగా జీతములు తగ్గించిరను కోపముచే చాలించుకొన్న ప్రాతపనివాండ్రచే దెబ్బలు కొట్టబడిరి. పోలీసులు వచ్చి ముద్దయుల నరెస్టుచేసిరి. దెబ్బలు తిన్నవారు ఆస్పత్రికి కొంపోబడిరి.

అహమ్మదాబాదు పనివాండ్ర సంఘము మిల్లుయజమానుల సంఘమునకు ౭ మిల్లులలో నేతపనివాండ్ర జీతములలో చేయబడిన తగ్గింపును రద్దుచేయ వలసినదనియు, యిందుకు ౪ వారములలో పల జవాబీయ వలసినదనియు వ్రాసెను.

ఇండూరు సంస్థాన ప్రభుత్వమువారు ఆసంస్థానములోనుండు మిల్లులవిషయమున పనివాండ్రకును మిల్లు యజమానులకునుగల వివాదమును పరిష్కరించుకొనుటకు ప్రభుత్వమును మధ్యస్థము చెప్పుటకు ఒప్పుకొన వలసినదని మిల్లుయజమానులకు సూచించిరి. మిల్లు యజమానులిందుకు ఒప్పుకొనలేదు. వాణిజ్యవివాద చట్టము ననుసరించి ప్రభుత్వమువారు మధ్యస్థము చేయుటకు మిల్లు యజమానుల నిర్బంధింప వచ్చును గనుక అట్లు చేయ వలసినదని ఇండూరు ప్రధానమంత్రిగారికి తెల్పుటకై పనివాండ్రు కొందరు రాయబారులను పంపుదురనియు, బొంబాయిలోనున్న మహారాజగారినికూడ ఈ విషయమున జోక్యము కల్పించుకొనవలసినదని ప్రార్థించిరనియు తెలియుచున్నది.

జూను ౧౪ వ తేది లాల్ మిల్లు హత్యకేసులో ప్రాసెక్యూషను తరఫుసాక్షియగు ఖలీలుల్ సుబ్రటీగారు రహదారిలో పోవుచుండగా ఎవరో ౩ గురు కత్తులతో పొడిచిరి. పోలీసులు వెంటనే ఆదుష్టులను అరెస్టుచేసి గాయపడినవారిని ఆసుపత్రికి పంపిరి.

జూను ౧౨ వ తేదినాడు పనిచేయుటకుపోయిన రాజనగరు నెం ౧, ౩ ల మిల్లులయొక్కయు అరియబాడి మిల్లులయొక్కయు పనివాండ్రు మరల ౧౩ వ తేది కొంతకాలము మాత్రమే పనిచేసి తర్వాత పనిచేయలేదు. పనివాండ్రు తమ ఖర్చులకు అడ్వాన్సుతో తృప్తి పడక జీతములతగ్గింపును రద్దుచేయుడని యజమానుల కోరిరి. ఆకోరిక నిరాకరింపబడుటచే పనివాండ్రు పనిమానిరి. అంతట మెనేజరు మూడుమిల్లులు మరల ఉత్తరువు చేయువరకు మూయబడునని నోటీసు నంటించిరి.

"వశీకర లేహ్యమా ?"

వారకాంతలకైన లొంగదీయును



అరగంటలో వీర్యమును గట్టిపరచును సింహముతో పోరాడుదునన్న బలమొసంగును. రక్తమును శుభ్రపరచును. పురుషులకును ఉల్లాసమును కలిగించును. సుఖజాడ్యములు చేరనీయక ఆటంకపరచును. మహారణ్యములలో నివసించు యోగీశ్వరులచే గ్రహింపబడిన చిన్న చిట్కా హిమాలయ పర్వతవనమూలికలు, అంబరు, శిలాజిత్తు, కస్తూరి, బంగారం మొదలయిన అనేక వస్తువులచే సిద్ధపరచితిమి. రసవిషగంధకాదులు చేరియుండలేదు. ప్రాణమునకు రక్తమే ఆధారము. అది చెడిన అనేకరోగములకు తావిచ్చును. స్త్రీపురుషులువాడి, దీనిలోనున్న మహాప్రభావమును ఆదరింతురుగాక. ఎక్కువగా వర్ణించుట అనవసరము. గుణములేనిచో వారిడబ్బు వాపసుచేతుము, క్యాటలాగు ఇనాం. ౩౦ రోజులకు తు ౫౦ లు డబ్బి రు ౩ లు పద్యము లేదు. ౨ డబ్బిలకైన పోస్టేజి ఉచితము. సెగరోగమునకు జర్మనుట్యాబులు, ౫౦ రూ ౨-౦-౦ ఏనాటిరోగులైన బాగుపడుదురు.

డాక్టరు ఏ. ఎస్. మూర్తి అండుకో, చికాకోల్, (గంజాంజిల్లా)

దిగంబర యోగీ మహాత్మునిచే కనిపెట్టబడినది !!!

భారతీయులకు మంచితరుణము !

మించిన విచారించకపోరు !!

లోకప్రఖ్యాతివడసిన బంగారు మంత్రకవచములు.

భూమండలమున యెందరో మహాపురుషులు కలరని నిర్ధారణకు మాకవచమొక నిదర్శనముగా దిగంబర యోగిపుంగవుని మహామంత్రములచే యెవరి కోరికలు కొనసాగవు? సందేహమున్న వారికి యీసమయము దాటిపోయిన వెనుక విచారించుట వింతగాదు. బ్రహ్మరాక్షసులు. శాకినీ, ఢాకినీ, బాలారిష్టములు ఈకవచము ధరించిన బాసిపోవును. గొడ్డురాండ్రకు సంతానమును, బీదలకు ధనమును, నిరుద్యోగులకు సదుద్యోగమును విద్యార్థులకు తెలివితేటలును, విటకాండ్రకు వశీకరణమును, వేశ్యలకు నారోగ్యమును, రాజులకు జయము, అనారోగ్యులకు నారోగ్యమును చేకూర్చుటకు సందేహింప నవసరములేదు. కోరికలను ప్రసాదించుటలో కల్పవృక్షమును మించును. వేలకొలది యోగ్యతాపత్రములు మావద్దకలవు. ప్రచురించుటకు మానవులలో యెట్టిశక్తియైనను గలదని పురాణములు శోధించువారికి తెలియకపోదు. త్రిశంకుని విశ్వామిత్రుడు మహామంత్రశక్తిచే స్వర్గమునకు బంపకలిగెను. విశ్వామిత్రుడు మానవుడని యెల్లరెరింగిన విషయమే. యీసమయము మించిపోయినచో దొరుకుట అసాధ్యము.

మేలు బంగారు హనుమాన్ కవచము ఖరీదు రూ ౫—౦—౦ వెండిది ౩—౦—౦

డిటో రాగిది ౨—౮—౦

ప్రసిద్ధి రామకవచము (స్పెషల్) బంగారుది స్పెషలుఖరీదు ౮—౦—౦

పండిట్ ఆర్యవైశ్యాశ్రమము, నాగావళీవద్ద

చికాకోల్ సిటీ (గంజాం జిల్లా)

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను

పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము కలిగించును

ఒకబుడ్డి వెల ౧ రూపాయి

పోస్టు ఖర్చులు ౧౦ అణాలు

ఎల్లచోట్లయందును దొరకును


K. T DONGRE & Co,

GIRGAUM, BOMBAY

నకలు గుండెలను చూచి మోసపోకుడు

అనేకుహిందూ ఉపయోగములు

నలుబది సంవత్సరములు ఖ్యాతిగాంచినది



నొప్పుల కన్నిటికి వజ్రాయుధము వంటిది

గోలకొండ హైదరాబాదు ఏజంట్లు:—

గోవర్ధనదాసు, గోపాలదాసు, వర్తకులు, ఇనాయతుగంజు బజారు హైదరాబాదు దక్కను.

G No N 45

Neg No M.2185

STAMP

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Bala krishna Reddy